


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 16 మే 2025 పేజీలు 9

## అగమ్యగోచరంగా
# ప్రభుత్వ పాలన
### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఇష్టారాజ్యంగా, అనాలోచితంగా, అమలుకు సాధ్యం కాని హామీలను ప్రజలపై గుప్పించి, అగమ్యగోచరంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ పాలనపై హై కోర్టు చెంప చెళ్లుమనిపించిందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, అనాలోచిత నిర్ణయాలపై కోర్టులు మొట్టికాయలు వేయడంపై గురువారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మీడియా ముఖంగా ప్రభుత్వ పాలన తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలను ఎప్పటికప్పుడు కోర్టులు తప్పు పడుతూనే ఉన్నాయన్నారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రావడమే అబద్ధాల పునాదులపై వచ్చిందన్నారు. ప్రజలనే కాదు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అనాలోచిత నిర్ణయాలు, అనుభవరాహిత్య నిర్ణయాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రెండు ఏళ్ళు అవుతున్న ఇంకా ఏం అభివృద్ధి చేయకుండా బిఆర్ఎస్ పై బురద చల్లుతున్నారని అన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వంపై పదికి పైగా ఎంక్వరీలు వేశారని, ఎక్కడ ఏం రుజువు చేయలేదన్నారు. ఇప్పుడు మళ్ళీ ధరణి ఫోరెన్సిక్ అడిట్ అని మళ్ళీ ఇంకో ఎంక్వైరీ వేస్తారని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఆరోపణలు మాని పని చేయాలని ఎమ్మెల్యే వివేకానంద సూచించారు.

## ప్రతి విద్యార్థి చదవగలిగేలా ఉపాధ్యాయులు దృష్టిని కేంద్రీకరించాలి
### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని ప్రతి పాఠశాల తరగతి గదిలోని ప్రతి పిల్లవాడు చదవగలిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం గన్‌ఫౌండ్రిలోని ఆలియా ప్రభుత్వ మోడల్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఉపాధ్యాయులకు విద్యా బోధన సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మిగతా 2లో

## కూకట్‌పల్లిలో
# సెప్టిక్ ట్యాంక్ స్థలం కబ్జా

- అధికారుల తీరుపై పలు అనుమానాలు
- కమర్షియల్ నిర్మాణం చేపడుతున్న కబ్జాదారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధు కాలనీ బ్రిడ్జి నాలాకు ఆనుకుని ఉన్న సెప్టిక్ ట్యాంక్ స్థలంను కొందరు కబ్జా చేసి కమర్షియల్ నిర్మాణం చేపడుతున్న అధికారులు ఆవైపుకు కూడా చూడకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో వివేకానద నగర్ డివిజన్ పరిధిలో మాధవరం కాలనీ ఏర్పాటు సమయంలో సెప్టిక్ ట్యాంకు కోసం స్థలం కేటాయించి సెప్టిక్ ట్యాంకు నిర్మించి కాలనీ అవసరాల కోసం ఉపయోగించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు జరిగిన తరువాత సెప్టిక్ ట్యాంక్ ఉపయోగంలోకి లేకపోవడంతో ఆ ట్యాంక్ స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. గత రెండు దశాబ్దాల క్రితం ఇదే సెప్టిక్ ట్యాంక్ కబ్జా చేయడానికి పాల్పడడంతో జిహెచ్ఎంసి, మండల అధికారులు కలిసి అడ్డుకొని ఆ నిర్మాణాన్ని కూల్చివేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నాలాకు అనుకోని ఇప్పటికే పలు నిర్మాణాలు కూడా చేపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసి నాళాలు, కుంటలు, చెరువులు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ కబ్జాదారులు లక్షల రూపాయల మిగతా 2లో

## సాగర్ రింగ్ రోడ్‌లో
# ట్రాఫిక్ కష్టాలకు చెక్
### త్వరలోనే అందుబాటులోకి రానున్న లూప్ లైన్ ఫ్లైఓవర్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సాగర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన లూప్ ను టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ సుజాత నాయక్ గురువారం సాయంత్రం పరిశీలించారు. వారం పది రోజుల్లో లూప్ అందుబాటులోకి వస్తుందని, ఎల్బీనగర్ నుంచి వచ్చే వాహనం దారులు కర్మన్ ఘాట్, చంపాపేట్ వైపు వెళ్లేందుకు సులభతరం కానుందని పేర్కొన్నారు. ఫ్లైఓవర్లు అందుబాటులోకి రావటంతో ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తప్పనున్నాయని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, నియోజకవర్గంలో ఇలాంటి పెండింగ్ పనులను పూర్తిచేసి ఇబ్బందులను వివరించారు. ఎల్బీనగర్ మిగతా 2లో

## ప్రతి విద్యార్థి చదవగలిగేలా ఉపాధ్యాయులు దృష్టిని కేంద్రీకరించాలి

**మొదటి పేజీ తరువాయి :**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రీడింగ్,రైటింగ్ బేసిక్‌లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. పిల్లలు ఏక్కువ జ్ఞానం,నైపుణ్యాలను పెంచడానికి శిక్షణ ప్రాముఖ్యతను,పాఠశాలలో అభ్యాసాలు అమలు వ్యూహాలను ఈసందర్భంగా చర్చించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉన్నందున నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆయన సూచించారు. ఇలాంటి సదస్సులద్వారా విద్యా ప్రమాణాల అంశాలపై ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చర్చించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లల పఠన స్థాయిని పెంచాలని,ప్రతి పాఠశాలలో చదవడంరాని పిల్లలు మా పాఠశాలలో లేరుఅని డిక్లేర్ చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌళికక వస్తువులు సమకూర్చటంతో పిల్లల హాజరు శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టులు పిల్లలు90 మార్కులకుపైగా సాధించటంతో ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తుందని,దివ్యాంగులైన విద్యార్థులకు వారి వైకల్యంబట్టి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయవల్సిందిగాచేసి,హైదరాబాద్ జిల్లాను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,డైట్ ప్రిన్సిపాల్ రవికాంత్‌రావు, ఎస్.ఆర్.పి.లు,నాగరాజు,బాలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో సెప్టిక్ ట్యాంక్ స్థలం కబ్జా

**మొదటి పేజీ తరువాయి :**విలువచేసే స్థలాలను కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలాధికారులు, జిహెచ్ఎంసి, హైడ్రా అధికారులు నాలాకు ఆనుకొని ఉన్న సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని పరిశీలించి, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి స్వాదీన చేసుకొని, అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సాగర్ రింగ్ రోడ్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**మొదటి పేజీ తరువాయి :**నియోజకవర్గం లోని ప్రధాన చౌరస్తాలలో ట్రాఫిక్ చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని వివరించారు. జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్ సుజాత నాయక్ జిహెచ్ఎంసి నుంచి ప్రత్యేక నిధులు తీసుకువస్తున్నారని, ఇలాంటి పెండింగ్లో ఉన్న ఫ్లైఓవర్ల పనులు పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నగరాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

# హజ్ యాత్ర ఒక పవిత్రమైన ఇస్లామిక్ తీర్థయాత్ర

## యాత్రికులకు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి





చందానగర్,మేజర్ న్యూస్ : హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ వారికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో హజ్ యాత్రకు వెళ్లే వారికి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వారిని ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూల స్తంభాలలో మక్కా ఒకటి. ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు. ఇస్లాం మతం ప్రకారం ఉన్న ఐదు బాధ్యతల్లో హజ్ యాత్ర ఒకటి. అందుకే ఈ పవిత్రమైన యాత్ర చేపట్టేందుకు ఎన్నో ఏళ్లు ఎదురుచూస్తారని అన్నారు.ఈ యాత్ర చేపట్టిన వాళ్ళు పూర్తిగా జీవితకాలం ఆధ్యాత్మిక భావనలో మునిగిపోతారు. దేవుని క్షమాపణ కోరుకుంటూ గత పాపాలను తొలగించడం అని కోరుకునే అవకాశం హజ్ యాత్ర ద్వారా దక్కుతుందని నమ్ముతారు. ఆ అల్లాహ్ దయతో అందరూ హజ్ యాత్ర సంపూర్ణం చేసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం ప్రభుత్వం ప్రతి ఏటా అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించినట్టుగా ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు..ఈ కార్యక్రమంలో హజ్ యాత్ర కు వెళ్లే యాత్రికులు అక్తర్, అక్బర్ ఖాన్, ఖలీదు,నమీమ్, షమీ మరియు నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజద్ పాషా,యూసఫ్ పాషా,అలీ భాయ్, ఖలీద్ పాషా, సాజిద్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## గృహిణి అనుమానాస్పద మృతి

హైదరాబాద్ మేజర్ న్యూస్::ఓ గృహిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు.. వెంకటేశ్‌- అనుష్క (23) దంపతులు శంకేశ్వరబజార్లో నివసిస్తున్నారు. బుధవారం అనుష్క ఇంట్లో ఉరి వేసుకుంది. భర్త హాస్పిటల్కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళుతుండగా సైదాబాద్ పోలీసులకు సమాచారం అందింది. హెచ్చరించడంతో తిరిగి వచ్చాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా గురువారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమేష్ యాదవ్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కాలేజ్, క్యాప్జెమినితో వ్యూహాత్మక భాగస్వామ్యం









నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీవీఆర్ఐటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, గ్లోబల్ బిజినెస్, టెక్నాలజీ ట్రాన్స్ఫర్మేషన్ పార్ట్నర్ అయిన క్యాప్జెమినితో భాగస్వామ్యాన్ని గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ రెండు సంస్థలు బీవీఆర్ఐటీ హైదరాబాద్ క్యాంపస్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పరస్పర అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యం విద్యా, పరిశ్రమ అవసరాల మధ్య గల ఖాళీని భర్తీ చేయడంపై రెండూ సంస్థల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.ఈ అవగాహన ఒప్పంద సంతక కార్యక్రమంలో రెండు సంస్థల నుంచి ప్రముఖ ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచందర్ రాజగోపాల్, కార్యదర్శి ఆదిత్య విస్సం కె, క్యాప్జెమినికి చెందిన ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సమీర్ షా, వైస్ ప్రెసిడెంట్ వినోద్ జైన్, సీనియర్ డైరెక్టర్ రితేష్ రంజన్, సీనియర్ మేనేజర్ తేజవి తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచందర్ రాజగోపాల్ మాట్లాడుతూ

భవిష్యత్తు నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయడాన్ని లక్ష్యంగా చేసుకున్న ఈ ఇండస్ట్రీ-అకాడెమియా భాగస్వామ్యాన్ని ప్రకటించడంలో మేము గర్వపడుతున్నామన్నారు. ఇది విద్య, పరిశ్రమ మధ్య ఖాళీని పూడ్చి, ఆవిష్కరణ, ప్రాక్టికల్ లెర్నింగ్, కెరీర్ సిద్ధతను పెంపొందించనుందని తెలిపారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై విద్యార్థులకు కేంద్రిత అవగాహన కల్పించేందుకు క్యాప్జెమినితో మేము చేస్తున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగస్వాములుగా ఉండడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఎస్.వి.ఈ.ఎస్. సతీష్ చంద్ర పారుచూరి, వైస్ ప్రిన్సిపాల్ డా. సునీల్, ప్రధాన, ఐటీ విభాగం డా. అరుణ, ప్రధాన, సిఎస్ఈ విభాగం డా. శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరవెల్లి గ్రామంలో స్వర్ణగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఏడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కు కన్వీనర్ ఉప్పల శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధనం రఘునాథా చార్యులు, ప్రవీణ్ కుమార్ చార్యులు, నవీన్ కుమార్ చార్యులు దేవస్థాన పాలక మండలి చైర్మన్ నెల్లూరి రాజు, శ్రీనివాస్, నిరుడు రాజు ముదిరాజ్, రాజేష్ గౌడ్, దివ్య దాసు తదితరులు పాల్గొన్నారు.



# బంధాలు గొప్పవి..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కుటుంబ దినోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభలో కవి సమ్మేళనం 5యాగరాయ గానసభలో నిర్వహించారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ వేడుక నిర్వహించింది.ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి కోలేటి దామోదర్ డా. నిట్టల గోపాల కృష్ణ డా. బూర్గుల మధుసూధన్ ఓరుగంటి కృష్ణవేణి సర్వేపల్లి గోపీ కృష్ణ రాధా కుసుమ అతిథులుగా హాజరయ్యారు.పినాకిని అధ్యక్షులు కే.మురళీ మోహన్ రాజు ఈ వేడుకను సమన్వయము చేశారు.



## చర్లపల్లి డివిజన్‌లో జెడ్.సి, కార్పొరేటర్ విస్తృత పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్ లో గురు వారం జెడ్.సి హేమంత పాటిల్ తో కలసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విస్తృతంగా పర్యటించారు. కుషాయిగూడ, నెహ్రూనగర్, సాయినగర్ కాలనీ, వాసవి శివనగర్ కాలనీ, వైష్ణవి నగర్ కాలనీ, సోనియాగాంధీ నగర్ కాలనీ, సాయికృష్ణ నగర్ కాలనీ, లోకమాత కాలనీల్లో పర్యటించిన వీరికి, స్థానికులు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నా యని, పార్కులు, కమిటీ హాల్, డ్రైనేజీ సమస్యలను వివరించారు.దీనికి జెడ్ సి సానుకూలంగా స్పందించి, ఈ పనులకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డిసి జగన్ నాయక్, ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ సరూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్,మైలారం బాలనరసింహ, ఎస్.రాజు గౌడ్,భానుచందర్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ : కాంగ్రెస్ నేత కొత్త అంజిరెడ్డి

**- కెసిఆర్ ఎలా ముఖ్యమంత్రి అవుతారో చెప్పాలి - బిజెపి, బిఆర్ఎస్ ఒకటే**



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ చెప్పినట్లుగా జూన్ 2 లేదా డిసెంబర్ 9వ తేదీలోగా కెసిఆర్ ముఖ్యమంత్రి కాకపోతే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రాజకీయ సన్యాసం స్వీకరిస్తారా.. అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి సవాల్ విసిరారు. గురువారం భవానీ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని, అబద్ధాలను ప్రచారం చేయడంలో బిజెపి నేతలు సిద్ధహస్తులని అన్నారు. ఇందులో భాగంగానే ఎన్ వివిఎస్ ఎస్ ప్రభాకర్ ప్రజలను పక్కదోవ పట్టించేందుకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభాకర్ మాటలలో ఏమాత్రం విశ్వసనీయత లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసమే ఆయన లేని పోని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ పద్ధతిని మార్చు కోవాలని సూచించారు.

## ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్‌కు సీబీఎస్ఈ బోర్డు ఫలితాల్లో 100 శాతం విజయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సీబీఎస్ఈ 10వ తరగతి మరియు 12వ తరగతి బోర్డు ఫలితాల్లో ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ (కోకాపేట్) అద్భుత విజయం సాధించింది. బోర్డు పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ అంజు శర్మ తెలిపారు. పాఠశాల విద్యా నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం మరియు భవిష్యత్‌కు సిద్ధమైన విద్యార్థుల ఎదుగుదలపట్ల అచంచలమైన నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. మేధా లోతు, విమర్శనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసంతో సంభాషణ, ప్రపంచాన్ని అర్థం చేసుకునే లోనైన అభ్యాసం పట్ల విద్యార్థుల చైతన్యం పెరుగుతోందని వివరించారు. గ్రేడ్ 10లో 40 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించగా, గ్రేడ్ 12లో సైన్స్, కామర్స్, హ్యూమానిటీస్ స్ట్రీమ్స్‌లో ప్రతి టాపర్ 90 శాతానికి పైగా స్కోరు చేశారని వెల్లడించారు. ఈ విజయం విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారాన్ని ప్రతిబింబిస్తోందని చెప్పారు. ఫీనిక్స్ గ్రీన్స్ విద్యార్థులను విజ్ఞానంతో పాటు విలువలతో కూడిన సమగ్ర వ్యక్తులుగా తీర్చిది ద్దడంలో ముందున్నదని, వారసత్వాన్ని గౌరవంగా కొనసాగిస్తున్నదని పేర్కొన్నారు.

# సిమెంట్ రంగంలో సస్టైనబిలిటీని ప్రోత్సహించడం సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 2025




హైదరాబాద్, మేజర్ న్యూస్: సిమెంట్ రంగంలో సస్టైనబిలిటీ నడిపించే వేదిక అయిన సిఐఐ గ్రీన్ సిమెంటెక్ యొక్క 21వ ఎడిషన్ గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి లో ప్రారంభమైంది. సిమెంట్ తయారీదారుల సంఘం(సిఎంఏ) భాగస్వామ్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) మే 15,16 తేదీలలో ఈ వార్షిక సిమెంట్ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారు, ఇండియా .ఈ రంగం యొక్క శక్తి-తీవ్రత స్వభావం దాని పర్యావరణ ప్రభావాలను గుర్తిస్తూ,సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 2025 పరిశ్రమ యొక్క కార్బన్ పాదముద్రను తగ్గించడానికి వినూత్న వ్యూహాలు , కార్యక్రమాలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది.రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్" (నికర సున్నా కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో నిర్వహిస్తోన్న గ్రీన్ సిమెంటెక్ 2025 సిమెంట్ పరిశ్రమ నాయకులు,పర్యావరణ పరిరక్షణ నిపుణులు నికర-సున్నా పరివర్తనలో తాజా పరిణామాలను పంచుకోవడానికి, ప్రదర్శించడానికి,చర్చించడానికి ఒక

### సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 2025లో నికర సున్నా లక్ష్యం

శక్తివంతమైన వేదికను అందిస్తోంది.ఈ కార్యక్రమం ప్రారంభ సెషన్‌లో, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ (అదానీ గ్రూప్) మేనేజింగ్ డైరెక్టర్ గ్రీన్ సిమెంట్ 2025 , చైర్మన్ అజయ్ కపూర్ మాట్లాడుతూ, "గ్రీన్ సస్టైనబిలిటీ అంటే వాస్తవానికి పోటీ అని అర్థం. సిమెంట్‌ను ఉత్పత్తి చేసే, ఆలోచనా విధానం మార్చే భవిష్యత్ సాంకేతికతలను ఏకీకృతం చేయడం కొనసాగించాలి.మనం ఏమి నిర్మించగలమో దాని గురించి నేను ఎప్పుడూ లేనంతగా ఆశాజనకంగా ఉన్నా అన్నారు.సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "పునరుత్పాదక శక్తి, కృత్రిమ మేధస్సు డిజిటల్ ఆవిష్కరణల మద్దతుతో సిమెంట్ పరిశ్రమలో డీకార్బనైజేషన్ కు అపారమైన అవకాశం ఉందని నొక్కి చెప్పారు.

గ్రీన్ సిమెంట్ 2025 కో-చైర్మన్,అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ లో చీఫ్ టెక్నికల్, చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ డాక్టర్ రాజు గోయల్ మాట్లాడుతూ , భారతదేశంలో సిమెంట్ రంగం ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన రంగాలలో ఒకటిగా నిలుస్తుందని ,ఆర్థిక ,పర్యావరణ విలువలను అందిస్తుందని వెల్లడించారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) జాతీయ వైస్-చైర్మన్ శేఖర్ రెడ్డి, భవన నిర్మాణ రంగంలో పర్యావరణ అనుకూల ఎంపికలకు మద్దతు ఇచ్చే సర్టిఫైడ్ గ్రీన్ ఉత్పత్తులు , ప్రోత్సాహకాల లభ్యత పెరగడం ద్వారా గ్రీన్ బిల్డింగ్‌ల సంఖ్య మరింతగా పెరిగిందని చెప్పారు.పదికి పైగా సాంకేతిక సెషన్‌లు, 50కు పైగా జాతీయ అంతర్జాతీయ స్పీకర్లు ,తాజా సాంకేతికతలు సేవలను ప్రదర్శించే 70కు పైగా స్టాళ్లతో, ఈ కార్యక్రమం సిమెంట్ నిపుణులకు ఈ రంగంలో పర్యావరణ అనుకూల ఎజెండాను నడిపించే సహచరులు, సాంకేతిక ప్రదాతలు, ఆలోచనా నాయకులతో నెట్‌వర్క్ చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానము బ్రహ్మోత్సవాలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానము చిక్కడపల్లి(శ్రీనివాసపురం)బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 12న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈనెల 20వరకు కొనసాగుతుంది. శ్రీస్వామివారి కళ్యాణమహోత్సవం నేడు (మే16న)రాత్రి 8గం.లకు నిర్వహిస్తారు. 17న గరుడ వాహన సేవ, 18న శ్రీస్వామివారి శృంగార రథోత్సవం, 20న శ్రీస్వామి వారి ఘటాభిషేకం81కలషములతో నిర్వహిస్తారు. శృంగార డోలోత్సవం కూడా ఉంటుంది. దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వాహణాధికారిణి అన్నపూర్ణ ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. వైశాఖపూర్ణిమ , బహుళపాద్యమి,బహుళవిదియ,తదియ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ద్రావిడ ప్రబంధ పారాయణము, పల్లకీసేవ, వేదపారాయణము, గజవాహన సేవ ,ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు.

# మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో వేసవి ని పురస్కరించుకుని చలివేంద్రం ప్రారంభించారు. తొలిరోజు వాహనదారులకు, బాటసారులకు , బస్సులో వెళ్ళేప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులుకే.నళినిమోహన్‌కుమార్,టీఎంబీ బుచ్చిరెడ్డిలు నిర్వహించారు.



ఇష్టంగా ముంజలు! : ముంజలు వేసవిలో అందరికీ ఇష్టమే. చలువే! పల్లెలో చౌకగా దొరికే ఈ ముంజలు నగరంలో ఖరీదు. పల్లెనుండి ముఖ్యంగా నల్గొండ జిల్లా నుండి ఇందిరాపార్క్ మార్కెట్‌కు పెద్ద ఎత్తున రైతులు ముంజలు తీసుకువస్తున్నారు. డజను ముంజలు రూ.100 ఖరీదు చేస్తున్నాయి. ఐనా నగర వాసులు ఇష్టంగా తినడం ప్రతిరోజూ ధర్నాచౌక్ వద్ద కన్పించే దృశ్యం! ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :

IN THE COURT OF THE HON'BLE II ADDLE.JUNIOR CIVIL JUDGE-cum-II ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS,MEDCHAL-MALKAJ-GIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S NO. 357 OF 2025

BETWEEN:
1. Mandagondi Kanaka Durga, W/o Late Mandagondi Pardhasaradhi, 2. Mandagondi Swarajya Lakshmi, D/o Late Mandagondi Pardhasaradhi, 3. Mandagondi Srivalli, D/o Late Mandagondi Pardhasaradhi, W/o. U.Srinivasa Rao 4. Mandagondi Krishnaveni@ Chavali Krishnaveni, D/o Late Mandagondi Pardhasaradhi, W/o. Chavali Venkata Ramana 5. Mandagondi Sri Devi@ Munagala Sri Devi, D/o Late Mandagondi Pardhasaradhi, W/o. Munagala Ram Prakash ...PLAINTIFFS.
AND
To All Concerned ...DEFENDANTS

Please take notice that the above petitioners have filed the above O.S.No. 357 of 2025 for declaring the petitioners are the legal heirs of Late Mandagondi Pardhasaradhi and for issuing Succession Certificate against Respondents in favour of the petitioners. Now the above matter is stand posted to 09-06-2025 for appearance of both the respondents including all concerned at 10:30 AM either in person or through advocate before the Hon'ble court failing which the matter will be decided as per law.

(BY THE ORDER OF THE COURT)
Sd/- PULLABHOTLA VLS SRI CHAKRAPANI, *B.B.A. L.L.B., L.L.M.*,
PVSLN SUBRAMANYAM, *B.com. L.L.B.,*
G VNH SUDHAKAR, *B.com. L.L.B.,*
ADVOCATES,
Office at H. No.3-9-635/24, Anitha nagar, Chintalakunta, Hyderabad-70,
Ph. No. 9319914321.

PUBLICATION
IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI AMM MEDCHAL MALKAJGIRI DISTRICT AT L B NAGAR
O.S.NO. 456 OF 2025

Between:-
KatragaddaBenarji& others ... Plaintiffs
And
1. The Sate of Telangana through The Tahsildar, Ghatkesar Mandal, Medchal Malkajgiri Dist.
2. All Concerned ... Defendants
To,
All Concern

Please take that the abovenamed plaintiffs havefiled a suit for declaration, to declare the plaintiffs as legal heirs of deceased Late. Mr. Katragadda Venkateswara Rao and Smt. Late. Suseela D Katragadda against the defendants. The suit posted was on 11.06.2025 for your appearance. You are therefore requested to be present before the above mentioned court on 11.06.2025 at 10.30 a.m. in person or through an advocate. Failing which you will be set exparte suit will be proceeded against you in your absence.

By order of the Court.
(DONTHINENI SRINIVAS RAO)
B. Narsi Reddy, N Prasad,
M. Sriharsha Reddy, P Prashanth,
Advocates
Office at : Flat No.101, 1st Floor, Sunanda Apartments, Saleem Nagar Colony, Moosarambagh, Hyderabad - 500 036.
Cell: 9849154684, 9553530626
Counsel for thePlaintiffs

# మత్స్యకారుల మహాధర్నా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఇందిరాపార్కువ ద్ద గల ధర్నాచౌక్‌లో మత్స్యకారుల మహాధర్నా నిర్వహించారు.వృత్తిరక్షణ, ఉపాధి, జీవిత భద్రత, సంక్షేమ పథకాలు, బడ్జెట్ నిర్వహించాలని కోరుతూ పలు మత్స్యకారుల సంఘాలు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన ప్రకటించారు. ప్రభుత్వాలు మత్స్యకారులను నిర్లక్ష్యం చేస్తు న్నాయని ,వారిని ఆదుకోవాలని డిమాండ్‌చేసారు. 17డిమాం డ్లతో ఈ ధర్నా నిర్వహించారు.దేశ వ్యాప్తంగా మత్స్యపరిశ్రమ అభివృద్ధి , మత్స్యకారుల సంక్షేమా నికి బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం 1లక్ష కోట్లరూపా యలు , రాష్ట్రప్రభుత్వం 5వేల కోట్ల రూపాయల నిధులు కెటాయించాలని డిమాండ్‌చేసారు. నేరుగా మత్స్యకారులకు అదేవిధంగా ఖర్చుచేయాలని , రక్షణ చట్టాలు చేయాలని కోరారు. గోరెంకల నర్సింహ్మా, లెల్లెల బాలకృష్ణ,పట్టాల రవీందర్, పిట్టల వెంకన్న, కొప్పు పద్మ, శీలం శ్రీను , గొడుగు వెంకట్,చనమోని వెంకట్, మునిగల రమేశ్,మురారి మోహన్,బోడంకి చందు, తేలు ఇస్తారి, కర్రెల్లి లలిత, పగడాల నాగేశ్వరరావు, ముటా విజ యేకుమార్, బాలమణి, అమరావతి, గణేశ్,లక్ష్మణ్, మణి -తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో విజయ దుందిభి మోగించిన మెరీడియన్ విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సీబీఎస్ఈ ఫలితాల్లో మాదాపూర్లోని మెరీడియన్ స్కూల్ 10, 12వ తరగతి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కరణం భవానీ, విద్యాసంస్థల ఫౌండర్ బుట్టా రేణుక ప్రత్యేకంగా అభినందించారు. 10వ తరగతిలో చంద్ర అనే విద్యార్థి 497 మార్కులు సాధించి టాపర్గా నిలవగా సాన్వి సాజిత్ 98.4 శాతం, సాకేత్రెడ్డి 97 శాతం, అక్షయ్ గజేంద్ర , సహానా సుబ్రమణ్యం 96.8 శాతంతో టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. 12వ తరగతి ఫలితాల్లో బిజినెస్, సైన్స్ స్ట్రీమ్లో జ్ఞాన వృష్యమి వర్మ, అనుష్క సక్సేనాలు 95.2 శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు. రియా చంద్రాని, ప్రేరణ సింగమేనేనిలు 94.2 శాతం మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. సైన్స్ విభాగంలో ఇషిత నాయర్, భువన లలిత, ఆర్యన్ శ్రీవాస్తవ్లు టాపర్లుగా నిలిచారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు లలితానాయుడు, పాఠశాల సీఈవో తేజస్వి బుట్టా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ జన్మదిన వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నర్సింగ్ రావు పటేల్ దిలుసుఖ్ నగర్ లోని సాయిబాబా సంస్థాన్ దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు.పండితులు వేద మంత్రాలతో ప్రత్యేక అర్చనలు జరిపారు. అనంతరం నర్సింగ్ రావు పలువురుకి పండ్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కెక్ కటింగ్ కార్యక్రమాని నిర్వహించి నర్సింగ్ రావు పటేల్ కు కెక్ ను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.పలువురు పుర,నగర ప్రముఖులు, జర్నలిస్టులు, బంధు మిత్రులు ఆయనకు ఫోన్, వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.నర్సింగ్ రావు పటేల్ వారందరికీ కృాఎతజ్ఞతలు తెలిపారు.

## బిఎన్‌రెడ్డినగర్ ఫేస్ - 1లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని బియన్‌రెడ్డినగర్ కాలనీ ఫేస్ - 1లో కొంత మేర కలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ ఇబ్బందికరంగా ఉందని అందుకోసం నూతన డ్రైనేజీ పైపులను నిర్మించాలని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. స్పందించిన కార్పోరేటర్ నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత జలమండలి మేనేజర్ సిరివెన్నెల ను కలిసి కాలనీలో పర్యటించి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, పోచమ్మ దేవాలయం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాములు, బిక్షపతి, కాశిరెడ్డి, బిజెపి నాయకులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు

**ఘనంగా జరిగిన స్వామి వారి రథోత్సవం - అన్న ప్రసాద వితరణ - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ గ్రామంలో నెలకొన్న శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవం వైభవంగా జరుగుతుంది. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 5 గంటలకు స్వామి వారి రథోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామస్తులు, భక్తులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి రథోత్సవాన్ని తిలకించి పులకించి పోయారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం మహాహారతి, మంత్ర పుష్యము, పల్లకి, ఊరేగింపు, చ క్రతీర్థం, రాత్రి 8 గంటలకు హారతి మంత్ర పుష్పము కార్యక్రమాలు అత్యంత వైభంగా జరిగాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి యల్. మురళీకృష్ణ తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కాలనీల వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిక్కా దేవదాసు . ప్రజ్ఞా ప్రపూర్ణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కవి ఆద్యాత్మికావేత్త చేనేత వర్గాల చైతన్య వేదిక అధ్యక్షులు చిక్కా దేవదాసుకు ప్రజ్ఞా ప్రపూర్ణ బిరుదు ప్రధానం జరిగింది.చిక్కా వుట్టిన రోజు వేడుకలను త్యాగరాయ గానందభలో కళా నిలయం వ్యవస్థాపకులు ఏ.సురెందర్ : వుష్పలత నిర్వహించారు.సుంకర సత్యనారాయణ వంశీరామరాజు చిక్కా శంకర్ అతిథులుగా హాజరయ్యారు. రామ్ ద్రోణం రాజు ఆధ్వర్యంలో సిన్ సంగీత విభావరి జరిగింది.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లావారు ప్రభుత్వ బాలుర కళాశాల వసతిగృహం,సైదాబాద్‌కోసం 10,000ల ఎస్.ఎఫ్.టి. విస్తీర్ణం కలిగిన అద్దె భవనాలు,దిల్‌సుఖ్‌నగర్, మూసారా ంబాగ్,చైతన్యపురి పరిధిలో కావలెనని హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్. కోటాజీ ఓ ప్రకటనలో తెలిపారు. వసతి భవనం అద్దె జిల్లా కలెక్టర్,హైదరాబాద్ జిల్లా ద్వారానిర్ణయిం చబడుతుందని,కావున పైన తెలిపిన వివరాల ప్రకారం అద్దె భవనాలు కలగిన యాజమానులు/ఆసక్తి కలిగినవారు ఆర్. కోటాజీ, హైదరాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం,4వ అంతస్తు,స్నేహ సిల్వర్ జూబ్లీ భవనం,జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్,లక్డికాపూల్,హైదరాబాద్ జిల్లా నందు సంప్రదించాలని,మరిన్ని వివరాలకోసం ఫోన్ 9440764520 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆర్. కోటాజీ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి

# పేదలకు వరం

**టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిదిలోని వనస్థలిపురం డివిజన్ యశోదరనగర్ కాలనీకి చెందిన బొడ్డు సరోజ, వనస్థలిపరం కాంప్లెక్స్ ప్రాంతానికి చెందిన జక్కర్తి మారెమ్మ ఇటీవల అనారోగ్య సమస్యలతో బాదపడుతూ ఆసుపత్రులలో చేరి శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఆర్దికంగా వెనుకబడ్డ బాధిత కుటుంబ సభ్యులు ఆర్దికంగా ఆదుకోవాలని కోరుతు వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్‌ను సంప్రదించారు. స్పందించిన కుట్ల నర్సింహ్మా టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్ ను కలసి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేశారు. అందులో భాగంగా బొడ్డు సరోజకు 60 వేల రూపాయలు, జక్కర్తి మారెమ్మకు 57,500 రూపాయలు మంజూరయ్యాయి. అట్టి చెక్కులను గురువారం మధు యాష్కి గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అడగగానే స్పందించి తమకు సహాయం చేసిన కుట్ల నర్సింహ్మా యాదవ్‌కు, ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన మదు యాష్కి గౌడ్‌కు ఈ సందర్భంగా బాధితకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# 7.50 కోట్ల నిధులతో హస్తినాపురం డివిజన్ అభివృద్ధి

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్ వరకు వర్షం నీటి కాలువ నిర్మాణం కోసం 7.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు హస్తినాపురం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఇటీవల ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ తో కలిసి భారీ వర్షాల వల్ల వివిధ కాలనీవాసులు వరదనీటితో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అట్టి ప్రాంతాలను కొన్ని రోజుల క్రితం పరిశీలించి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ,మేయర్ గద్వాల విజయలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. హస్తినాపురం డివిజన్లో గత 4 సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఆయా ప్రాంతాల వారు అనేక ఇబ్బందులకు గురయ్యారని అట్టి సమస్యను పరిష్కరించేందుకు అనేకమార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన నిధులు మంజూరు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సమస్యను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులు పూర్తయితే వర్షం నీటి సమస్య ఉండదని వారు పేర్కొన్నారు. త్వరలో అట్టి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధు యాష్కి గౌడ్ కృషితో హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు .ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లండి : కె.సి. వేణుగోపాల్

## కె.సి.వేణుగోపాల్ ను కలసిన డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి వి రవి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యనేత %ూ.x.జ.జ% ప్రధాన కార్యదర్శి కె.సి.వేణు గోపాల్ను బుధవారం ఢిల్లీ లోని ఆయన నివాసం లో కలిశారు. ఈ సందర్భముగా కె.సి వేణుగోపాల్ మాట్లా డుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, నిరంతరము ప్రజల మధ్యనే వుండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కి సూచించారు. %జ .వీ% రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలం గాణ దిశ మారుతుందని యావత్ తెలంగాణ తెలంగాణ వైపు చూస్తుందని ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కె.సి.వేణుగోపాల్ తో చెప్పారు.

# మెదడు చికిత్సలకు గామా నైఫ్ సెంటర్.. కిమ్స్ ఆస్పత్రిలో ఆవిష్కరణ

### - దేశంలోనే అత్యాధునిక చికిత్సా పద్ధతి.. - మా నిబద్ధతకు ఇది నిదర్శనం : సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు

హైదరాబాద్,మేజర్ న్యూస్: మెదడు సంబంధిత సమస్యలకు శస్త్రచికిత్సల కంటే సురక్షితమైన, ప్రపంచంలోనే అత్యాధునికమైన గామా నైఫ్ టెక్నాలజీని హైదరాబాద్ వాసులకు కిమ్స్ ఆస్పత్రి అందుబాటులోకి తీసుకొచ్చింది. సంక్లిష్టమైన మెదడు సమస్యలకు చికిత్స చేసే విధానాన్ని ఇది సమూలంగా మార్చనుంది. దీనివల్ల రోగులకు సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే మరింత సురక్షితంగా, వేగంగా, కచ్చితమైన చికిత్సలు అందుతాయి. మెదడులో క్యాన్సర్, ఇతర కణితులు ఏర్పడినప్పుడు వాటిని తొలగించేందుకు శస్త్రచికిత్సలకు బదులుగా గామా నైఫ్ రేడియోసర్జరీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన విధానం.మిల్లీమీటర్లు, అంతకంటే తక్కువ ప్రదేశాన్ని కూడా గుర్తించి, మెదడులోపల ఉన్న భాగాలకు చికిత్స చేసేందుకు రేడియేషన్ కిరణాల ను ఇందులో పంపుతారు. ఇందులో అసలు రక్తం కారదు, నొప్పి ఉండదు. చాలావరకు రోగులు అదేరోజు ఇంటికి వెళ్లిపోతారు. మెదడు లో వచ్చే కణితులు (క్యాన్సర్, ఇతరాలు),రక్తనాళాలు సరిగా ఏర్పడకపోవడం, పిట్యుటరీ కణితులు, విపరీతమైన నొప్పి తదితరాలకు ఇది సరైన చికిత్స. వయసు,ఆరోగ్యం కారణంగాను, కణితి ఉన్న ప్రదేశం వల్ల శస్త్రచికిత్స చేయలేని వారికి ఇది మరింత ప్రయోజనకరం. గామా నైఫ్ సెంటర్ ఆవిష్కరణ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ మానస్ పాణిగ్రాహి అన్నారు.ఆయన మాట్లాడుతూ ,న్యూరో ఆంకాలజీ, న్యూరోసర్జరీ కేసుల్లో గామా నైఫ్ గణనీయమైన మార్పు తెచ్చింది. సంక్లిష్టమైన, సున్నితమైన మెదడు సమస్యలను అత్యంత కచ్చితత్వంతో, రోగికి ఎలాంటి సమస్య లేకుండా దీంతో నయం చేయగలం. దక్షిణ భారత ప్రాంతాల్లోని రోగులకు ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ, అత్యాధుని కమైన గామానైఫ్ సెంటర్ కిమ్స్ ఆస్పత్రిలో తీసుకొచ్చినందుకు ఎంతో గర్విస్తున్నాం. ఇది మెదడు చికిత్సల్లో కొత్త విప్లవం. అత్యంత కచ్చితత్వం, రోగులకు ప్రయోజనకరంగా ఉండే ఈ అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీని తీసుకురావడం మా నిబద్ధతకు నిదర్శనం అన్నారు.




శస్త్రచికిత్స అవసరాన్ని దాదాపుగా తప్పించేలా ఈ సురక్షిత మైన,వేగంగా కోలుకునే పద్ధతిని రోగులకు అందిస్తున్నాం. ఈ అత్యాధునికమైన టెక్నాలజీతో అత్యున్నత వైద్యప్రమాణాలు అందించేందుకు మా నిపుణులు సిద్ధంగా ఉన్నారు. వైద్యచికిత్సలకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని ఈ సెంటర్ మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. మెటాస్టాసిస్ క్యాన్సర్ చికిత్సకు గామా నైఫ్, శరీరంలో వేరే ఏదైనా భాగంలో క్యాన్సర్ వచ్చి, ఆ తర్వాత మెదడుకు వ్యాపించినప్పుడు (మెటాస్టాసిస్) అలాంటివారికి చికిత్స చేయడానికి గామా నైఫ్ అత్యద్భుతంగా ఉపయోగపడు తుంది. ఈ అత్యాధునిక టెక్నాలజీతో వైద్యులు ఒకేసారి అనేక కణితులను కరిగించగలరు. అందువల్ల ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం, శస్త్రచికిత్స అవసరం రెండూ ఉండవు. సంప్రదాయ రేడియేషన్ చికిత్సల్లా కాకుండా, గామా నైఫ్ కేవలం కణితినే లక్ష్యం చేసుకుంటుంది. ఆరోగ్యకర మైన కణజాలాలను రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి పోవడం లాంటి దుష్ప్రభావాలు ఇందులో ఉండవు. ఇది త్వరగా అయిపోతుంది, నొప్పి ఉండదు, అదే రోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. చాలామంది క్యాన్సర్ రోగులకు మెరుగైన జీవన నాణ్యత అందించేలా ఇది ఒక ఆశాదీపంలా ఉంది అన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ ప్రభుదాస్



కాప్రా,మేజర్ న్యూస్: రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభు దాస్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ రోడ్ నిర్మాణంలో నాణ్యతను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకు రావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, దేవరాజ్, రాజు, చారి, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ భద్రత ఏర్పాట్లు చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ భద్రతా ఏర్పాట్లను విద్యుత్ అధికారులు తక్షణమే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్లోని పలు ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు. వీటి చుట్టూ ఏ మాత్రం రక్షణ వలయాలు లేక ప్రమాద స్థితిలో ఉన్నాయన్నారు. దీనివలన ప్రజలకు , మూగజీవాలకు, పిల్లలకు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై సుల్తాన్ బజార్ విద్యుత్ ఏడి మరియు ఏఈ అధికారులకు ఫోన్ చేసి భద్రత ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

# సమద్ సుమేర్ కవి సమ్మేళనం..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రభోదా సంస్థ బీ తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యం లో యువ కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమం త్యాగరాయగానసభ లో జరిగింది. ఎం ఎస్ ఆర్ మహమ్మద్ సమద్ సుమేర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ బీతెలంగాణ సాహిత్య అకాడమీ డైరెక్టర్ దా.నామోజు బాలాచారి బీ తెలంగాణ తల్లి( ఉద్యమ) రూపశిల్పి బీవీ ఆర్ చారి బీ తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళ్ళేశ్వరం శంకరం బీ కవయిత్రి శోభాదేశ్ పాండే అతిధులుగా హాజరయ్యారు. సభకు కవి అనుముల ప్రభాకరా చారి సభకు అధ్యక్షత వహించారు.

# భవాని నగర్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్



కాప్రా,మేజర్ న్యూస్: ఏఎస్ రావు నగర్ డివిజన్ భవాని నగర్ లో సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటా నని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వీ కర్ణన్ అన్నారు. గురువారం ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ వి.శేఖర్, జనరల్ సెక్రెటరి శ్రీరాములు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. వరద నీటి సమస్య, కాలనీలో గుడి కోసం స్థలం ఇవ్వాలని, శానిటేషన్ విభాగంలో ఖాళీలను వెంటనే భర్తీ చేసి సిబ్బందిని పెంచాలని కోరారు. దీనికి కమిషనర్ కర్ణన్.స్పందించి, ఆయా సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్,ఇఇ ఎల్. నాగేందర్, మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ జాతర ఉత్సవాల్లో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న

## స్వామి వారికి ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ గ్రామంలోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఉత్సవాలలో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవం గత రెండు రోజులుగా వైభవంగా జరగడం సంతోషంగా ఉందని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకోవడం జరిగిందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో గ్రామ పెద్దలు ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, ముద్దగౌని రంజిత్‌గౌడ్, ముద్దగౌని మనీష్‌గౌడ్, నాగరాజు, నాగు, కోటేష్, సాయి, శాండి, సంతోష్ తదితరులు ఉన్నారు.

# ఆర్.టి.ఐ కమిషన్ లో ఒక్క బీసీకి అవకాశం ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం

## బిఆర్ఎస్ అధికార ప్రతినిధి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర





సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీసీలకు వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం, బీసీలకు మొండి చేయి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీల కులగనున చేసి 42 శాతం విద్యా ఉద్యోగాలలో కాకుండా లోకల్ బాడీలో రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి డిక్లరేషన్ ల పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి సోనియాగాంధీ రాహుల్ గాంధీతో ప్రియాంక గాంధీతో అన్ని మీటింగ్లలో చేపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను నిట్ట నిలువునా ముంచుతుందని మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర అన్నారు దానికి ఉదాహరణ సమాచార హక్కు చట్ట కమిషన్ లో ఐదుగురిని నియమిస్తే ఒక్కరికి కూడా బీసీకి అవకాశం ఇవ్వకపోవడమే ప్రభుత్వం యొక్క ద్రోహానికి నిదర్శనమని ఆయన అన్నారు 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఆర్టిఐ కమిషన్లు ఒక మెంబర్నుగా నియమించకపోవడం బీసీల ఆత్మ గౌరవం మీద దెబ్బతీయటమేనని ఆయన అన్నారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో లోకల్ బాడీ ఎలక్షన్స్ జరిపి 42% రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి కాలయాపన చేస్తూ తప్పులు తడక కుల గణన చేసి బీసీల జనాభా తక్కువ చేసి చూపించడమే కాకుండా కేంద్రానికి పంపి బీసీ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీలుగా జడ్పిటిసిలుగా కాకుండా కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు కార్పొరేషన్ పదవులలో బీసీలకు అవకాశం ఇవ్వటం లేదని బాధపడ్డారు 27 కార్పొరేషన్లకు పాలకమండలి వేయకుండా బీసీలను నాయకులు కాకుండా కుట్ర చేస్తున్నారని ఆయన మండిపడ్డారు బీసీ ప్రజలందరూ అన్ని గమనించి రాబోయే కాలంలో ఏ ఎలక్షన్ వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్ప దానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు అయన.

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ

- బాధితుల వద్ద నుంచి రూ. 2 లక్షలకు పైగా వసూలు
- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు బంపర్ ఆఫర్ అన్నారు.. ట్రైనింగ్ ఇచ్చి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇస్తామని నమ్మించారు.. లక్షల్లో డబ్బులు వసూలు చేశారు. పోస్టింగ్ అంటూ చెప్పారు.. వర్క్ ఫ్రం హోమ్ అన్నారు.. చివరకు అందరినీ మోసం చేశారు.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో సాఫ్ట్వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది.ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యూరోపాల్ క్రియేషన్ ఐటీ సొల్యూ షన్స్ కంపెనీ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసాలకు పాల్పడింది. నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఆపై ఉద్యోగాలు ఇస్తామంటూ వలవేసింది కంపెనీ. బాధితుల నుండి విడతల వారీగా ఒక్కొక్కరి నుంచి 2 నుండి రెండున్నర లక్షల రూపాయల వరకూ వసూలు చేశారు నిర్వాహకులు.. వీరి మాటలు నమ్మి దాదావు 200 మంది





యువకులు డబ్బులు కట్టి కంపెనీలో చేరారు.అయితే.. కొంతమందికి వర్క్ ఫ్రమ్ హోమ్ అంటూ నమ్మించింది కంపెనీ యజమాన్యం.. చివరకు ట్రైనింగ్ ముగించిన తర్వాత కూడా ఎటువంటి ఉద్యోగం ఇవ్వకుండా కాలం గడువుతూ వచ్చింది యాజమాన్యం.. దీంతో అనుమానం వచ్చిన అభ్యర్థులు గచ్చిబౌలి వచ్చి చూడగా అక్కడ ఎలాంటి ఆఫీసు కనిపించలేదు. దీంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కంపెనీ బోర్డు తిప్పేయడంతో రోడ్డున పడ్డామని.. చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరారు. ఈ ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాదావు 200 మంది మోసపోయినట్లు పోలీసులు తెలిపారు.

# తిరంగా యాత్రకు కదులుదాం




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో గురువారం తిరంగా ర్యాలీని బిజెపి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంలో ప్రతి ఒక్కరు దేశ సైనికులలో, దేశ పౌరులలో మనో ధైర్యాన్ని నింపడానికి కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రాలలో ప్రతి డివిజన్లో తిరంగా ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 17వ తేదీన ట్యాంక్ బండ్ దగ్గర జరిగే తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రబారి సుభాష్ చందర్ జి, జిహెచ్ఎంసి డివ్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోర్రిగల శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, శేర్లింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, చింతల సురేందర్ యాదవ్, పవన్, నరసింహ గుప్త, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందికొండ గీతారెడ్డి, జిల్లా మరియు రాష్ట్రస్థాయి నాయకులు, మహిళా మోర్చ నాయకులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బరువు



మండుటెండలో బ్రతుకు 'భారం'మోస్తున్న వృద్ధుడు. ఈ దృశ్యం బాగ్‌లింగంపల్లి ప్రధాన రహదారిపై కన్పించిన జీవన దృశ్యం! -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## చెట్టుకురేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: చెట్టు గురించి ఓ గుర్తు తెలియని వ్యక్తి సూసైడ్ చేసుకున్న సంఘటన హయత్ నగర్ పరిధిలోని గుంటూరు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు సమీపంలోని నర్సరీ గౌరెల్లి రోడ్డు పక్కన ఉన్న వేప చెట్టుకు సుమారు 45 వేల గుర్తుతెలియని వ్యక్తి టవల్తో ఉరేసుకొని చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు సదర్ వ్యక్తి పై నిర్పురంగు టీషర్ట్, నలుపు రంగు నిక్కర్ వేసుకుని ఉన్నాడ ని, అతని వివరాలు గుర్తించిన వారి హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నం. 871 266 2286 ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు దాసరి మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లల్లో దళితులకు 50% ఉందని కేటాయించాలన్నారు. పాఠశాల సార్ 25% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హయత్నగర్ ఎమ్మార్వో కు అందజే శారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ డిస్టిక్ కార్యదర్శి మంచాల ఆంజనేయులు, హయత్ నగర్ మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, ఎల్బీనగర్ సహాయ కార్యదర్శి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీలో అభయాంజనేయ స్వామి ఆలయ 12 వ వార్షికోత్సవం, శాంతి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిహెచ్ఎంసి డివ్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ఆశ్రమ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, హిందూ బంధువులు మరయు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకంలో ఆరోగ్య మిత్రలది ఎంతో కీలక పాత్ర

–జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి





సిటీబ్యూరో,మేజర్న్యూస్: ఆరోగ్య శ్రీ పథకంలో ఆరోగ్య మిత్ర లు ఎంతో కీలకపాత్రను పోషిస్తున్నారని,అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందేవిధంగా రాఓగ్య మిత్రలు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఆరోగ్య మిత్రలతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఆరోగ్య శ్రీ పథకంద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్య మిత్రలు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక వసతులు ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు,పబ్లిక్ హెల్త్ సెంటర్‌లలలో సరిపడా ఆరోగ్య మిత్రులను భర్తీకై పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏక్కువగా జరుగుతున్నాయని,వివిధ వ్యాధులకు సంబంధించిన పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన చెప్పారు. 2025,జనవరినుంచి ఏప్రిల్ నెలవరకు ప్ర భుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల నెలవారిగా పనితీరు డేటాను కూడ ముకుందరెడ్డి సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొత్తం 65,150 మంది రోగులకు సేవలందించగా,ప్రైవేట్ ఆసుపత్రుల్లో 23,985 కేసులను నిర్వహించాయన్నారు. ఈ పథకంలో వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి నిష్క్రియ టి.వి.వి.పి. ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టిని సారించవల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో అన్ని లబ్దిదారులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాధాన్యతను నిర్ధారించడానికి పాల్గొనే వారందరిమధ్య సహకారాన్ని పెంచాలన్నారు. జిల్లాలో మెరుగైన సమన్వయం,సమర్ధవంతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి కార్యాచరణ వ్యూహాలను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ హాస్పిటల్స్, డా. రాజేంద్రనాథ్,డిస్ట్రిక్ట్ కో– ఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ డా. సాయి నారాయణగౌడ్,డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆరోగ్య మహబూబ్ బాషా, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు సమగ్రాభివృాఎద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సఫిల్ గూడ చెరువు అభివృాఎద్ధికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. హెచ్ ఎండిఏ సహకారం తీసుకొని, మురుగు నీటి మళ్ళిం వు, చెరువు చుట్టూ బండ్, గుర్రపు డెక్క తొలగింవు, బోటింగ్ తదితర అభివృాఎద్ధి పనులు కోసం ప్రణాళిక రూపొందించాలని కార్పొరేటర్ కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ...హెచ్ ఎండిఏ కమిషనర్ తో సైతం చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్‌లోని ఉచిత హోమియోపతి వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువారం వార్డ్ ఆఫీస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో దోస్తు సహాయ కేంద్రం ఏర్పాటు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను కాలేజీలో ఏర్పాటు చేసిన దోస్తు సహాయ కేంద్రాన్ని సందర్శించి పరిష్కరించు కోవాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేష్ బాబు సూచించారు. ఈ కేంద్రం ఉదయం పదిన్నర గంటలకు సాయంత్రం నాలుగున్నర వరకు పనిచేస్తుందని తెలిపారు. దోస్త్ సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్. బి. నరసింహ 9948985954, టెక్నికల్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ 9666338001 ను సంప్రదించాలని వివరించారు.

# డివిజన్‌లో శాశ్వత డ్రైనేజ్ పనుల అభివృద్ధి





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ లో ఇచ్చిన హామీ మేరకు శాశ్వత ప్రాతిపాదికన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పండ్లు చేపడుతున్నమని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ ఫేస్ –2, ఎల్లారెడ్డి కాలనీలో సుమారు రూ.25 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కార్పొరేటర్, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దాదావు 10 నుండి 15 సంవత్సరాలుగా ఏర్పడుతున్న డ్రైనేజీ లైన్ల సమస్యను ఎన్నో నెలల క్రితం ఎస్టిమేషన్ వేయించిన పనులు ప్రారంభించేందుకు పలుమార్లు టెండర్ క్యాన్సిల్ కావడంతో మళ్లీ స్వయంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి, జీఎం శ్రీనివాస్ రెడ్డితో సమస్య గురించి వివరించడంతో మళ్లీ టెండర్ వేయించి పనులు ప్రారంభించడం ఎన్నో రోజులనుంచిన్న సమస్య పరిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా కాలనీలో పెండింగ్లో సీ.సీ రోడ్డు, ఇతర సమస్యలను తొందర్లోనే దశలవారీగా కృాఎషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి, రుక్మా రెడ్డి, జట్ట మహేష్, పి.కొండల్ వెంకటరామి రెడ్డి, మేకల రమణ రెడ్డి, ప్రముక రెడ్డి, శ్రీనివాస్, సోమ్ రెడ్డి, రంగ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




మౌలాలి కమాన్ సమీపంలోని ప్రధాన రహదారిలో ఇటీవల సీసీ రోడ్డు పనులను చేపట్టారు. ఈ పనులను గురు వారం జీహెచ్ఎంసీ ఏఈ శ్రీకాంత్, బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌలీకర్ శైలేంధర్, ఇబ్రహ్మీం తదితరులు పరిశీలించారు.
–మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

# 2025లో విటి మార్కెట్స్ ఇప్పటివరకు అత్యంత బలమైన ట్రేడింగ్ నెలను అందించాయి



హైదరాబాద్, మేజర్న్యూస్: ప్రముఖ గ్లోబల్ మల్టీ–అసెట్ బ్రోకర్ అయిన విటి మార్కెట్స్ తన బలమైన నెలవారీ ట్రేడింగ్ పరిమాణాన్ని నమోదు చేసింది.ఏప్రిల్ 2025 లో 720 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ మైలురాయి విటి మార్కెట్స్ యొక్క వేగవంతమైన వృద్ధి పథం, ప్రపంచ ఆర్థిక మార్కెట్స్‌లో ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. విటి మార్కెట్స్ తన 10 వ వార్షికోత్సవంలోకి కొత్త ఆశయం, పెరిగిన క్లయింట్ ఫోకస్‌తో ప్రవేశిస్తున్నందున ఇది పరివర్తనాత్మక సంవత్సరానికి టోన్ ను సెట్ చేస్తుంది.ఏప్రిల్ 22, 2025 న అధికారికంగా ప్రకటించిన విటి మార్కెట్స్ యొక్క 10 వ వార్షికోత్సవ ప్రణాళికలను ఆవిష్కరించడంతో ఈ ట్రేడింగ్ రికార్డు సరిపోలుతుంది. వేగవంతమైన వృద్ధి, ప్రపంచ ప్రభావానికి ఒక దశాబ్దాన్ని సూచిస్తూ, ఏడాది పాటు జరిగే ఈ వేడుకలో మా గ్లోబల్ కమ్యూనిటీతో ప్రత్యేక ప్రమోషన్లు, ఆఫర్లు, నిమగ్నత కార్యకలాపాలు ఉంటాయి. ఆగ్నేయాసియా, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాలలో విటి మార్కెట్స్ విపరీతమైన వృద్ధిని చూస్తున్నాయి. రోజువారీ క్రియాశీల వినియోగదారులలో 20% పెరుగుదలతో. ప్లాట్‌ఫామ్ యొక్క బహుభాషా మద్దతు, సాంస్కృతికంగా స్థానికీకరించిన అవుట్‌రీచ్ వ్యూహాలు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో దాని ప్రాముఖ్యతను మరింత లోతుగా పెంచాయి. అయితే లోతైన లిక్విడిటీ పూల్స్, అల్ట్రా–లో–లేటెన్సీ ట్రేడ్ ఎగ్జిక్యూషన్ కారణంగా సంస్థాగత పరిమాణాలు కూడా పెరిగాయి.మా క్లయింట్లు, భాగస్వాములతో ఈ మైలురాయిని పంచుకోవడం ముఖ్యంగా అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే ఇది కేవలం సంఖ్యలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది మా ప్లాట్‌ఫామ్ వెనుక ఉన్న బలం, మా వృద్ధిని నడిపించే ఆవిష్కరణ, విటి మార్కెట్స్‌లో ట్రేడింగ్ కమ్యూనిటీ కొనసాగిస్తున్న నమ్మకానికి ప్రతిబింబం అని అన్నారు. మేము దీనిని ఒక వేడుకగా, బాధ్యతగా చూస్తాము. విటి మార్కెట్స్ తన సాంకేతిక సామర్థ్యాలు, మౌలిక సదుపాయాలు, గ్లోబల్ క్లయింట్ నిమగ్నతను అభివృద్ధి చేస్తున్నప్పుడు, కంపెనీ కొత్త పునాదిని విచ్ఛిన్నం చేయడానికి, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్రపంచంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడానికి ఎదురు చూస్తుంది.


## మే–పూలు



సికింద్రాబాద్‌లోని కుమ్మరగూడలో తులసీ గౌడ్ ప్రాంగణంలో మే–పూలు ప్రతియేడులాగానే వికసించి శోభతో కనువిందుచేస్తున్నాయి– ముషీరాబాద్,మేజర్న్యూస్

# నాట్య గురువులకు ఘన సత్కారం

● రవీంద్రభారతిలో ఐకాన్ - 20 25 అవార్డ్స్ ● అక్షిత ఫౌండేషన్, నటరాజ అకాడమీ సంయుక్త నిర్వహణ
● సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగిస్తున్న గురువులు ● ఆధునిక సమాజంలో సైతం సంగీత నృత్యం, భరత నాట్యం నేపథ్యం అద్భుతం ● చిన్నారులకు డాన్స్‌లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం



రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: అక్షిత ఫౌండేషన్, నటరాజ్ అకాడమీ వారి సంయుక్త నిర్వహణలో గురువారం 17వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ కళా ఉత్సవాలలో బాల నృత్య కళాకారులు తమ ప్రతిభను నిరూపించుకొన్నారు. ఐకాన్ నాట్య గురువులకు నృత్య పురస్కారాలు లభించాయి. అవార్డులు అందుకున్న నాట్య గురువులు. బాలకేంద్రం వికారాబాద్, మంజులవాణి (సంగీత నృత్య కళామందిరం), శివజ్యోతి (నటరాజ నృత్య అకాడమీ), సుప్రియ (దివ్య డ్యాన్స్ ఇనిస్టిట్యూట్), ఎస్. నవీన్ (డాక్టర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్), తమ్మినేని అనూష ( అరుణ అంజలి నాట్యాలయం), సి.హెచ్. సైదులు (సై డ్యాన్స్ అకాడమీ), ఎస్.వి. ఆదిలక్ష్మి ( వారాహి డ్యాన్స్ అకాడమీ), గీతాశ్రీ (వాసవి మ్యూజిక్, డ్యాన్సర్), బి. స్వాతి (ఎస్.వి. డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ భరతనాట్యం), యశ్వంత్ మాస్టర్ ( ఇన్‌స్పయిర్ డ్యాన్స్ అకాడమీ, వనపర్తి), మాధవి పవన్‌కుమార్ (తనిష్క మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ). నటరాజ డ్యాన్స్ అకాడమీ అధినేత ఎన్.ఎం.గిరి ఆధ్వర్యంలో అద్భుతంగా జరిగింది. ఈకార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ఎన్.ఎం. గిరిన విచ్చేసిన అతిథులు అభినం దించారు.

## గోల్కొండలోని స్విమ్మింగ్ పూల్‌ను సందర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ బుధవారం గోల్కొండలోని స్విమ్మింగ్ పూల్‌ను ప్రత్యేకంగా ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగంతోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్‌పూల్‌ను మరింత అభివృద్ధి పరచాలని,నాణ్యమైన మౌళిక వసతులను ఏర్పాటుచేసి,భద్రత ప్రమాణాలను,సకాలంలో పూర్తి చేసి,ప్రజలకు తగిన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ ఇన్‌ఛార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## నిలోఫర్ ఆసుపత్రిలోని నియో నేటాలజీ విభాగాన్ని సందర్శించిన యూనిసెఫ్-మధ్యప్రదేశ్ హెల్త్ మిషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రిలోని నియో నేటాలజీ విభాగాన్ని గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమాం తోకల్సి నేషనల్ హెల్త్ మిషన్ మధ్యప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ అండ్ చైల్డ్ హెల్త్ డా. హిమాని యాదవ్, డిప్యూటీ డైరెక్టర్ టెలి మెడిసిన్ ఎన్.హెచ్. ఎం. డా. రూబీ కాన్, యునిసెఫ్ స్టేట్ కన్సల్టెంట్ అమిత్ నిషా, మ్యాచు, మధ్యప్రదేశ్ డివిజనల్ కో-ఆర్డినేటర్ మౌనిక,భోపాల్ యూనిసెఫ్ హెల్త్ స్పెషలిస్ట్ డా. ప్రశాంత్‌కుమార్ ఆసుపత్రిలోని నియో నేటాలజీ విభాగాన్ని సందర్శించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ నియో నేటాలజీ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటిసారి 29 ఎస్.ఎన్.సి.యు.కలిపి, నిలోఫర్ ఆసుపత్రిలో ప్రతి ఎస్.ఎన్.సి.యు.లో 40నుంచి 50 మంది నెలలోపు పిల్లలు ఉంటారని,అక్కడి డాక్టర్‌కు ఏదైనా ఇబ్బంది కలిగితే,నియో నేటాలజీ విభాగానికి వీడియో,ఆడియోద్వారా సంబంధింత పేషంట్‌కు చూపించడం జరుగుతుందని,అప్పుడు సంబంధిత డాక్టర్ సలహా ప్రకారం పేషంట్‌కు తగిన చికిత్సను అందించడం జరుగుతుందని డా. రవికుమార్ ప్రతినిధులకు తగిన వివరణ ఇచ్చారు. ప్రారంభంలో ఈ ప్రతినిధి బృందం నల్గొండ ఎస్.ఎన్.సి.యు.ను సందర్శించడం జరిగిందని,అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి విచ్చేశారన్నారు. ఈ సందర్భంగా మదర్ మిల్క్ బ్యాంక్‌నుకూడ ప్రతినిధులు తిలకించడం జరిగిందని,ఈ బ్యాంకు దేశంలోనే అతిపెద్ద కౌన్సిలింగ్ సెంటర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రొ.డా. సుచిత్ర,అసిస్టెంట్ ప్రొ. డా. వర్షిత,డా. రేష్మా, డా. మల్లారెడ్డికూడ పాల్గొని ప్రతినిధులకు ఈ విభాగంలో చిన్న పిల్లలకు చేస్తున్న వైద్య చికిత్స గురించి వివరించారు.

# పథకాలు ప్రజలకు చేరేలా చేయండి

## పార్టీ నేతలకు కాంగ్రెస్ నాయకుల పిలుపు




చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా పార్టీ కార్యకర్తలు, నేతలు తమ వంతు పాత్ర పోషించాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారంనాడు బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం దూద్ బౌలి, ఉందా బజార్ లో జరిగినది, ఈ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు సుబ్రమణ్య ప్రసాద్, సురేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి వరకు ప్రతిష్టాంగా ఉండాలని ఆ మేరకు తీసుకోవాల్సిన, అవలంబించాల్సిన నిర్ణయాల గురుంచి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ. పార్టీ ఇచ్చే పిలువు మేరకు ప్రతి కార్యక్రమంలో మనం అందరం చురుగ్గా పాల్గొనాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి - ప్రజలకి వారధిగా ఉంటూ ప్రతి లబ్దిదారునికి మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ అందే విధంగా చూడాలని కోరారు. ఏఐసీసీ పిలువు మేరకు వాడ వాడ ల జై బావు జై భీం జై సంవిధాన్ యాత్రలు నిర్వహించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రాజ్యాంగ విరుద్ధంగా ధోరణి ని ఎండగట్టాలని కాంగ్రెస్ నేతలకు పిలువు నిచ్చారు. మహాత్మా గాంధీ, భీం రావు అంబెద్కర్ స్పూర్తిని నింపాలన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పరిశీలకులు మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో తొందర్లో డివిజన్ స్థాయిలో కూడా అన్ని ఈ సమావేశాల నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపితం కావడం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చిస్తామన్నారు. పార్టీకి చెందిన కార్యకర్తలకు ఏమైనా ఇబ్బందులుంటె వాటిని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. డివిజన్ కమిటీ, బ్లాక్ కమిటీ ని బలోపితం చెయ్యడానికి కొత్త అధ్యక్షులని ఎన్నుకోనున్నట్లు వారు వెల్లడించారు. ఈ పదవులను ఆశిస్తున్న వారు తమ అర్జీలను పెట్టుకోవాలని, వాటిని పరిశీలించి పార్టీ నిర్ణయం తీసుకొంటుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులూ జి. కన్నయ్య లాల్, సయెద్ షా ముజాహిద్, ఇక్బాల్, జబ్బార్, యూత్ కాంగ్రెస్ నాయకులూ ఫయాజ్, జ్యోతి శెట్టి, బిలాల్, అన్ని డివిజన్ల అధ్యక్షులు భాను చందర్ యాదవ్, నజీర్ ఖాన్, నసీర్ ఫారూఖ్, హమీద్ ఉద్దీన్, మెహ్రాజ్ బేగం, జాకేర్ హుస్సేన్, అలీ షాన్, బారి, శ్రీకాంత్, రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిని అవమానించేలా కాంగ్రెస్ నేతల కటౌట్లు భజరంగ్ దళ్ ఆగ్రహం

### కాళేశ్వర పుణ్యక్షేత్రం వద్ద వివాదాస్పద కటౌట్లపై మండిపడుతున్న భక్తులు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వద్ద జరిగిన పుష్కరాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కొంత మంది కాంగ్రెస్ నేతల కటౌట్లు తీవ్ర వివాదాస్పదంగా మారాయి.

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, ఇతర కాంగ్రెస్ మంత్రుల కాళ్ల వద్ద చదువుల తల్లి సరస్వతి దేవి ఫోటో ఉంచడం హిందూ భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరి చింది. ఈ ఘటనపై బజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శివరాములు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చదువుల తల్లి సరస్వతి దేవిని, మన హిందూ సంప్రదాయానికి ప్రతీక అయిన దేవతను ఈ విధంగా అవమాని ంచడం నేరమే కాదు, నైతికంగా కూడా దారుణం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదు అని ఆయన హెచ్చరి ంచారు. కాళేశ్వరం బస్టాండ్ సమీపంలో వెలసిన ఈ కటౌట్లు పట్ల స్థానిక భక్తులు, హిందూ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పుష్కరాల సమయంలో, ఇది ఒక పవిత్ర సందర్భం. అలాంటి సందర్భంలో చదువుల తల్లిని నేతల కాళ్ళక్రింద చూపడం సాహించలేని చర్య అని వారు పేర్కొన్నారు. బజరంగ్ దళ్ నాయకులు దేవాదాయ శాఖ అధికారులపై కూడా విమర్శలు గుప్పి ంచారు. ఇలాంటి అవమానకర చిత్రాలు నిలువబెట్టినప్పుడు అధికా రులకు కనీస ఇంగితజ్ఞానం లేదా? హిందూ ధర్మాన్ని అవమా నించేలా ఏర్పాట్లు చేయడమంటే మన సంప్రదా యాలపై అప్రతిష్టే అని మండిప డ్డారు. ఈ ఘటనపై అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నామని బజరంగ్ దళ్ పేర్కొంది. దేవాలయ ప్రాంతాలలో ఈ విధమైన రాజకీయ ప్రదర్శనలను నిరోధించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072